# వర్ష బీభత్సం

## శేరిలింగంపల్లిలో 5 నుంచి 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు



హఫీజ్‌పేట్ మంజీరారోడ్డు నుంచి బొటానికల్ గార్డెన్ వెళ్ళే లింకురోడ్డు.. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు





రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో నేలకొరిగిన చెట్లు





జీపీఆర్ఏ క్వార్టర్స్‌కు వెళ్లే రోడ్డులో కూలిన చెట్టు

**శేరిలింగంపల్లి జోన్ బృందం:** శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. శేరిలింగంపల్లి ప్రాంతంలో 5నుంచి 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికార వర్గాల సమాచారం. గాలివానకు జంట సర్కిళ్ల పరిధిలో తొమ్మిది చోట్ల చెట్లు నేలకూలాయి. వేసవికాలంలో కురిసిన భారీ వర్షానికి ఈ పరిస్థితి నెలకొంటే ఇక వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా అధికారులు, మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణనాయక్ పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది సహాయక చర్యలను పర్యవేక్షించారు.

- శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో కురిసిన భారీ వర్షానికి రాయదుర్గం పోలీస్‌స్టేషన్ నుంచి రాయదుర్గం మల్కంచెరువు రోడ్డులో నాలుగు చెట్లు నేలకూలాయి.
- నానక్‌రాంగూడ రంగనాథస్వామి ఆలయ ప్రాంగణంలో నాలుగు చోట్ల పడిపోయాయి. జీపీఆర్ఏ క్వార్టర్స్ రోడ్డులో కూడా ఒకచెట్టు నేలకూలడం జరిగింది.
- హఫీజ్‌పేట్ మంజీరారోడ్డు నుంచి బొటానికల్ గార్డెన్ వెళ్ళే లింకురోడ్డు రైల్వే అండర్‌బ్రిడ్జి కింద భారీగా వరదనీరు వచ్చి చేరింది. నీరు తగ్గాక రాకపోకలు మొదలయ్యాయి.





లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద..



రాయదుర్గం పీఎస్ రోడ్డులో కూలిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది

## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**మియాపూర్ :** సుర‌క్ష ఎన్‌క్లేవ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యానగర్, సురక్ష ఎన్‌క్లేవ్ సాయి ఎన్‌క్లేవ్, రాజేందర్ రెడ్డి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు.

### ఎర్లీబర్డ్ వసూళ్లు రూ.103.32 కోట్లు

**శేరిలింగంపల్లి:** ఎర్లీబర్డ్ స్కీంలో భాగంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ప్రాపర్టీట్యాక్స్ రూ.103.32 కోట్లు వసూలయ్యాయి. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డు స్థాయిలో వసూలు చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఎర్లీబర్డ్ స్కీంకు చివరి రోజైన ఆదివారం ఒక్క రోజే రూ.10.10 కోట్లు వసూలు చేసి జీహెచ్‌ఎంసీ పరిధిలోనే శేరిలింగంపల్లి సర్కిల్ అగ్ర స్థానంలో నిలిచింది. ఎర్లీ బర్డ్‌లో సర్కిల్ పరిధిలో 95.19 కోట్ల వసూలు లక్ష్యం కాగా సుమారు రూ. 8 కోట్లు అదనంగా వసూలు చేశారు.

### కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



కంటి వెలుగు కేంద్రంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, తదితరులు

**ఆల్విన్‌కాలనీ:** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును అందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీ తులసినగర్ జీవన్‌జ్యోతి స్కూలులో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, యడ్ల సత్యనారాయణ, కైసర్, నాగేశ్వరరావు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బీరప్ప జాతర

**జిన్నారం(పటాన్‌చెరు):** జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో సోమవారం బీరప్ప స్వామి జాతరను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ తదితరులు ఉత్సవాలకు హాజరయ్యారు. నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

### రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**జిన్నారం(పటాన్‌చెరు):** రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెలే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని వావిలాల, కొడకంచి,. ఊట్ల, జిన్నారంగ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### రేణుక ఎల్లమ్మ జాతర

**పటాన్‌చెరు టౌన్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మండల జానకంపేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

### బస్తీలో ముఖాముఖి

**రామచంద్రాపురం(పటాన్‌చెరు) :** రామచంద్రాపురం డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్పనగేష్ తెలిపారు. సోమవారం పాత రామచంద్రాపురం, ఎస్సీ బస్తీలో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొని వచ్చారు.

### మందుబాబులకు జరిమానా

**పటాన్‌చెరు టౌన్:** డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శని,ఆదివారాల్లో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 16 మంది పట్టుబడ్డారని, వారిని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 16 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జరిమాన విధించినట్లు తెలిపారు.

## సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు



గాలిదొడ్డిలో డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

**రాయదుర్గం:** గాలిదొడ్డిలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం గౌలిదొడ్డిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌలిదొడ్డిలో భూగర్భడ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, సీసీరోడ్లు, మంచినీటి సరఫరా మెరుగు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, జలమండలి మేనేజర్ నరేందర్‌రెడ్డి, నాయకులు హన్మంతునాయక్, కిషన్, తిరుపతి, హరీష్‌శంకర్, శ్రీరాములు, పలువురు పాల్గొన్నారు.

## సిద్ధిఖీనగర్‌లో ‘గడపగడపకూ బీజేపీ’

**గచ్చిబౌలి:** పాదయాత్రలో ప్రజలు చెప్పే ప్రతి సమస్యకు ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ సిద్ధిఖీనగర్‌లో 25వ రోజు గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికాలనీ, బస్తీలో పూర్తి స్థాయి మౌలిక వసతులను కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీల్లో చెత్త సమస్యతో పాటు డ్రైనేజీ, రోడ్లన్నీ జలమయం కావడం పరిపాటిగా మారిందన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ఎల్లేష్, మన్యంకొండ,కిషన్ రఘున,.రాంరెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, అనీల్‌కుమార్‌యాదవ్, రవినాయక్, ఆత్మారామ్, సంతోష్, నర్సింహ్మ, నవీన్‌రెడ్డి, నాగర్‌నాయక్, పద్మ, సరోజారెడ్డి, పార్వతి పాల్గొన్నారు.

## పరిశోధన ప్రతిపాదనకు రచనా శైలి అవసరం

**పటాన్‌చెరు టౌన్:** గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, రుద్రారం ఆధ్వర్యంలో సోమవారం 'పరిశోధన ప్రతిపాదన- రూపకల్పన'పై కార్యక్రమాలను నిర్వహించారు. పరిశోధన ప్రతిపాదన అనేది ప్రతిపాదిత అధ్యయనం యొక్క వివరణాత్మక వర్ణన, ఇచ్చిన సమస్యను పరిశోధించడానికి రూపొందిస్తారని వక్తలు పేర్కొన్నారు. గ్రాంట్ ప్రతిపాదన అనేది పరిశోధన కోసం నిధులను అభ్యర్థనగా అభివర్ణించారు. పరిశోధన ప్రతిపాదనకు మంచి నిర్మాణం, స్పష్టమైన రచనా శైలి ఉండాలని వక్తలు స్పష్టీకరించారు. విజయవంతమైన పరిశోధన ప్రతిపాదన, బడ్జెట్, ప్రాయోజిత ప్రాజెక్టు ప్రతిపాదనల విశ్లేషణను ఎలా రాయాలి అనే దానిని వక్తలు వివరించారు. మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్ వివిధ రంగాలలో పరిశోధక విద్యార్థులు సమర్పించిన ప్రతిపాదనలతో కార్యక్రమం ముగిసింది.కార్యక్రమంలో జీఎస్బీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, కార్యక్రమ నిర్వాహకుడు-రీసెర్చ్ సెల్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ పినాకపాణి, సహ నిర్వాహకులు డాక్టర్ రూపలత, డాక్టర్ జీఎస్‌ఏపీవీ బాబు,15 మంది రీసెర్చ్ స్కాలర్లు, పది మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



**నృత్యోత్సవం:** అంతర్జాతీయ నృత్యోత్సవం సందర్భంగా శిల్పారామంలో నాట్యక్రియ అకాడమీ భవానీ విజయ్ శిష్యబృందం సోమవారం భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. ఇందులో కళింగనర్తన, తిల్లాన, చంద్ర చూడ శివశంకర, కావడి చిందు, నవ రామాయణం, తదితర అంశాలను కళాకారులు భవాని విజయ్, శ్వేత, రేణుక, నందిని, శ్రీనిధి, సంహిత, సహస్ర, ఐశ్వర్య, శృతిక, సంవేద్య, సాత్విక, నిహాస్వి, సహస్ర, ప్రజ్ఞ ప్రదర్శించారు. –మాదాపూర్

## భవిష్యత్తు యువతరానిదే..

- బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్
- పార్టీలో చేరిన నెహ్రూనగర్ యువత



బీజేపీలో చేరిన వారితో నాయకుడు రవికుమార్‌యాదవ్

**గచ్చిబౌలి:** భవిష్యత్తు యువతరానిదేనని, యువశక్తి బలమేమిటో రానున్న ఎన్నికల్లో నిరూపించి బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ సూచించారు. చందానగర్ డివిజన్, నెహ్రూనగర్ నుంచి పెద్ద సంఖ్యలో యువత, కాలనీవాసులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువతను గత 9 ఏళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యలేదని, ఇంటికో ఉద్యోగం లేదని, నిరుద్యోగ భృతి అసలే లేదని, కనీసం పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికలు ఎపుడు వచ్చినా యువత బుద్ధి చెప్పాలన్నారు. యువతకు అండగా బీజేపీ ఉంటుందని, మేము ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. బీజేపీ చేరిన వారిలో అంబు, మహేష్, భానురాజు, మురళి, గౌస్, రవి, శివ, కాలనీవాసులు ఉన్నారు.

## నేటితో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ఆఖరు

**మాదాపూర్:** శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో నేటితో ముగియనుంది. కాగా ఈ ప్రదర్శనలో దేశంలోని 80కిపైగా మాస్టర్ వీవర్స్, ఉత్తమ డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. డిజైనర్, ఎత్నిక్, వెస్ట్రన్‌వేర్, ఫ్యాషన్ జువెలరీ, లినెన్ ఉత్పత్తులు అందుటాబులో ఉన్నాయని నిర్వాహకులు జయేష్ తెలిపారు.



## ఘనంగా మే డే



శేరిలింగంపల్లిలోని జోనల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న డాక్టర్ తిప్పర్తి యాదయ్య తదితరులు

**శేరిలింగంపల్లి:** నియోజకవర్గ వ్యాప్తంగా మేడేను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ వద్ద శేరిలింగంపల్లి ప్యాసెంజర్, గూడ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ హాజరై బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమను గౌరవిద్దాం, శ్రమ గుర్తిద్దాం, శ్రమ చేద్దామని, కార్మిక కర్షక, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మిక, కర్షక, ఉద్యోగ సోదరులందరికి మే డే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, నాయకులు గంగాధర్‌రావు, అనిల్ కావూరి, నాయినేని చంద్రకాంత్‌రావు, బీఎస్ఎస్ కిరణ్ యాదవ్, ప్రసాద్, శ్రీనివాస్ గోపారాజు, పారునంది శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్, రోజా, స్వామి నాయక్, సుధాకర్, శివ, వెంకటేష్, రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు జకీర్, ఉపాధ్యక్షులు వాహిద్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం మే డే వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం అధ్యక్షులు డాక్టర్ తిప్పర్తి యాదయ్య హాజరై జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ, జీహెచ్ఎంసీ ఉపాధ్యక్షులు జలంధర్‌రెడ్డి, జేఏసీ చైర్మన్ తిప్పర్తి మహేష్‌తో పాటు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



మాతృశ్రీనగర్ బొమ్మరిల్లు వద్ద మే డే వేడుకల్లో ఎమ్మెలే గాంధీ తదితరులు

పటాన్‌చెరు పారిశ్రామికవాడలో..



పటాన్‌చెరు పారిశ్రామికవాడలో.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు:** పటాన్‌చెరు పారిశ్రామికవాడలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని కిర్బీ, జెకె పెన్నార్, బండ్లగూడలోని ఎన్నార్ పరిశ్రమల వద్ద భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జెండాలను ఎగురవేశారు. ఇస్నాపూర్ చౌరస్తా నుండి కిర్బీ పరిశ్రమ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కార్మిక నాయకులు కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి, బీఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, జిల్లా అధ్యక్షులు శివశంకర్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వెంకట్‌రెడ్డి, పాశ మైలారం సర్పంచ్ కృష్ణ యాదవ్, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.